18-03-24 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

# "మధురమైన పిల్లలూ - విచార సాగర మంథనం చేసి ఎటువంటి ఒక టాపిక్‌ను తీయండి అంటే అన్ని స్థానాలలో ఒకే టాపిక్‌పై భాషణ జరగాలి, ఇదే మీ ఐక్యత"

**ప్రశ్న:-** ఏ కృషి చేస్తూ-చేస్తూ పిల్లలైన మీరు పాస్ విత్ ఆనర్‌గా అవ్వగలరు?

**జవాబు:-** కర్మబంధనాల నుండి అతీతముగా అవ్వండి. ఎవరితోనైనా మాట్లాడేటప్పుడు ఆత్మా సోదరునిగా భావిస్తూ సోదరుడినే చూడండి. తండ్రి ద్వారా వినేటప్పుడు కూడా తండ్రిని భృకుటిలో చూడండి. సోదర దృష్టితో ఆ స్నేహం మరియు సంబంధం పక్కా అయిపోతుంది. ఇదే కష్టమైన విషయం, దీని ద్వారానే పాస్ విత్ ఆనర్లుగా అవుతారు. ఉన్నత పదవిని పొందే పిల్లలు ఈ పురుషార్థాన్ని తప్పకుండా చేస్తారు.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. సదా ఏమని నషా ఉండాలంటే - సంగమయుగ బ్రాహ్మణులమైన మనము దేవతల కన్నా ఉన్నతమైనవారము ఎందుకంటే ఇప్పుడు మనం ఈశ్వరీయ సంతానము, మనం మాస్టర్ జ్ఞానసాగరులము. ఈ సమయంలో మనలో అన్ని విశేషతలు నిండుతున్నాయి.
2. తండ్రి ఏదైతే అర్థం చేయిస్తారో, అదే బుద్ధిలో ఉంచుకోవాలి, మిగిలినవి ఏవైనా వింటూ వినకండి, చూస్తూ చూడకండి. చెడును వినకండి, చెడును చూడకండి...

## వరదానము:- ఈశ్వరీయ సేవ ద్వారా వెరైటీ ఫలమును ప్రాప్తి చేసుకునే అధికారీ ఆత్మా భవ

"సేవ చేస్తే ప్రతిఫలము లభిస్తుంది" అని అంటూ ఉంటారు. ఈశ్వరీయ జ్ఞానాన్ని ఇవ్వటమే ఈశ్వరీయ సేవ, ఎవరైతే ఈ సేవ చేస్తారో, వారికి అతీంద్రియ సుఖము, శక్తులు, సంతోషము యొక్క వెరైటీ ఫలం లభిస్తుంది. బ్రాహ్మణులైన మీరే దీనికి అధికారులు ఎందుకంటే మీ పనే ఈశ్వరీయ చదువును చదవటము మరియు చదివించటము, తద్వారా మీరు ఈశ్వరునికి చెందినవారిగా అవుతారు. కావున, ఇటువంటి ఈశ్వరీయ సేవను చెయ్యటం ద్వారా ఈశ్వరీయ ఫలానికి అధికారులుగా అయ్యాము అన్న ఈ నషాలోనే ఉండండి.

## స్లోగన్:- తండ్రితో పాటు ఉంటూ కర్మలు చేసినట్లయితే డబుల్ లైట్‌గా ఉంటారు.

19-03-24 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

# "మధురమైన పిల్లలూ - ఘడియ-ఘడియ తండ్రిని మరియు వారసత్వాన్ని స్మృతి చేయండి, ఆత్మిక సర్జన్ అయిన తండ్రి మీకు నిరోగులుగా అయ్యేందుకు ఒకటే మందును చెప్తున్నారు - పిల్లలూ, నన్ను స్మృతి చేయండి"

**ప్రశ్న:-** మీతో మీరు ఏ విషయాలను మాట్లాడుకున్నట్లయితే ఎంతో ఆనందము కలుగుతుంది?

**జవాబు:-** మీతో మీరు మాట్లాడుకోండి – ఈ కనులతో ఏదైతే చూస్తున్నామో అదంతా అంతము కానున్నది, కేవలం మనం మరియు బాబా మాత్రమే ఉంటాము, మధురమైన బాబా మనల్ని స్వర్గానికి యజమానులుగా చేస్తారు, ఇటువంటి విషయాలను మాట్లాడుకోండి. ఏకాంతములోకి వెళ్ళినట్లయితే ఎంతో ఆనందము కలుగుతుంది.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. ఏకాంతములో కూర్చొని తండ్రిని స్మృతి చేస్తూ సంపాదనను జమ చేసుకోవాలి. స్వయాన్ని లోలోపల చెక్ చేసుకోవాలి – స్మృతి చేసే సమయంలో మనస్సు అటూ ఇటూ పరిగెత్తడం లేదు కదా? మేము మధురమైన తండ్రిని ఎంత సమయం స్మృతి చేస్తున్నాము?
2. సదా ఇదే సంతోషములో ఉండాలి – మమ్మల్ని బాబా రావణుడి పంజరం నుండి విముక్తులుగా చేసారు, ఇప్పుడు మేము ఎటువంటి ప్రపంచంలోకి వెళ్తున్నామంటే, అక్కడ వేడి ఉండదు, చలి ఉండదు, అక్కడ ఎల్లప్పుడూ వసంత ఋతువే ఉంటుంది.

## వరదానము:- నాది అన్నదానిని నీదిలోకి పరివర్తన చేసి చింతలేని చక్రవర్తిగా అయి సంతోషపు ఖజానాతో నిండుగా కండి

ఏ పిల్లలైతే అంతటినీ నీదిగా చేసారో, వారే నిశ్చింతులుగా ఉంటారు. నాదంటూ ఏమీ లేదు, అంతా నీదే... ఎప్పుడైతే ఇటువంటి పరివర్తన చేస్తారో అప్పుడు చింతలేని వారిగా అయిపోతారు. జీవితంలో ప్రతి ఒక్కరూ చింత లేకుండా ఉండాలని కోరుకుంటారు. ఎక్కడైతే చింత ఉండదో అక్కడ సదా సంతోషము ఉంటుంది. కావున నీది అని అనటం ద్వారా, చింతలేనివారిగా అవ్వటం ద్వారా సంతోషపు ఖజానాతో నిండుగా అవుతారు. నిశ్చింత చక్రవర్తులైన మీ వద్ద సత్యయుగములో కూడా ఉండనటువంటి లెక్కలేనంత, తరగని, అవినాశీ ఖజానా ఉంది.

## స్లోగన్:- ఖజానాలను సేవలో వినియోగించటము అనగా జమ ఖాతాను పెంచుకోవటము.

# "మధురమైన పిల్లలూ - మేము పరమాత్మ అయిన తండ్రి యొక్క యూనివర్శిటీలోని విద్యార్థులము, భవిష్య కొత్త ప్రపంచపు వారసత్వాన్ని పొందేందుకు చదువుతున్నాము అని మీకు గుప్తమైన సంతోషము ఉండాలి"

**ప్రశ్న:-** ఏ స్మృతిలో సదా ఉన్నట్లయితే దైవీ గుణాలు ధారణ అవుతూ ఉంటాయి?

**జవాబు:-** ఆత్మలమైన మనము శివబాబా సంతానము, బాబా మనల్ని ముళ్ళ నుండి పుష్పాలుగా తయారుచేయడానికి వచ్చారు – ఈ స్మృతి సదా ఉన్నట్లయితే దైవీ గుణాలు ధారణ అవుతూ ఉంటాయి. చదువు మరియు యోగముపై పూర్తి శ్రద్ధ ఉండాలి. వికారాల పట్ల ద్వేషము ఉండాలి. అప్పుడు దైవీ గుణాలు వస్తూ ఉంటాయి. ఏ సమయంలోనైతే ఏదైనా వికారము దాడి చేస్తుందో, అప్పుడు – నేను ముల్లును, నేనైతే పుష్పముగా అవ్వాలి అని భావించాలి.

## ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఎవరి హృదయానికీ దుఃఖాన్ని కలిగించకూడదు. లోపల ఏదైనా భూతము ఉన్నట్లయితే చెక్ చేసుకుని దానిని తొలగించుకోవాలి. పుష్పాలుగా అయి అందరికీ సుఖాన్ని ఇవ్వాలి.
2. మనము జ్ఞానసాగరుని పిల్లలము కావున లోలోపల జ్ఞాన అలలు సదా ఉప్పొంగుతూ ఉండాలి. సేవకు యుక్తులను రచించాలి, ట్రైన్‌లో కూడా సేవ చేయాలి. దానితోపాటు పావనంగా అయ్యేందుకు స్మృతియాత్రలో కూడా ఉండాలి.

## వరదానము:- స్మృతి మరియు సేవ యొక్క బ్యాలెన్స్ ద్వారా తండ్రి సహాయాన్ని అనుభవము చేసే ఆశీర్వాదాలకు పాత్రులయ్యే ఆత్మా భవ

ఎక్కడైతే స్మృతి మరియు సేవ యొక్క బ్యాలెన్స్ అనగా సమానత ఉంటుందో, అక్కడ తండ్రి యొక్క విశేష సహాయము అనుభవమవుతుంది. ఈ సహాయమే ఆశీర్వాదము, ఎందుకంటే బాప్‌దాదా ఇతర ఆత్మల వలె ఆశీర్వాదమును ఇవ్వరు. తండ్రి ఉన్నదే అశరీరులుగా, కావున సహజంగా, స్వతహాగా సహాయము లభించటమే బాప్‌దాదా ఇచ్చే ఆశీర్వాదము, దీని ద్వారా ఏదైతే అసంభవముగా ఉందో అది సంభవమవుతుంది. ఇదే సహాయము అనగా ఆశీర్వాదము. మీరు ఒక్క అడుగులో పదమాల సంపాదన జమ అయ్యేటటువంటి ఆశీర్వాదానికి పాత్రులైన ఆత్మలు.

## స్లోగన్:- సకాష్‌ను ఇచ్చేందుకు అవినాశీ సుఖము, శాంతి మరియు సత్యమైన ప్రేమ యొక్క స్టాక్‌ను జమ చేసుకోండి.

21-03-24 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

# "మధురమైన పిల్లలూ - అంతర్ముఖులుగా అయి స్మృతి అభ్యాసము చేయండి, చెక్ చేసుకోండి - ఆత్మాభిమానులుగా మరియు పరమాత్మాభిమానులుగా ఎంత సమయం ఉంటున్నాము"

**ప్రశ్న:-** ఏ పిల్లలైతే ఏకాంతములోకి వెళ్ళి ఆత్మాభిమానులుగా అయ్యే అభ్యాసము చేస్తారో, వారి గుర్తులు ఏమిటి?

**జవాబు:-** 1) వారి నోటి నుండి ఎప్పుడూ తప్పుడు మాటలు వెలువడవు. 2) పరస్పరం సోదరులపై ఎంతో ప్రేమ ఉంటుంది. సదా క్షీరఖండము (పాలు, పంచదార) వలె ఉంటారు 3) వారి ధారణ చాలా బాగా ఉంటుంది. వారి ద్వారా ఎటువంటి వికర్మలూ జరుగవు 4) వారి దృష్టి చాలా మధురముగా ఉంటుంది. ఎప్పుడూ దేహాభిమానం రాదు. 5) వారు ఎవరికీ దుఃఖమును ఇవ్వరు.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. శరీరము వినాశీ, దానిపై ప్రేమను తొలగించి అవినాశీ ఆత్మపై ప్రేమను ఉంచాలి. అవినాశీ తండ్రిని స్మృతి చేయాలి. ఆత్మలు పరస్పరం సోదరులు, నేను సోదరునితో మాట్లాడుతున్నాను - ఈ అభ్యాసమును పక్కా చేసుకోవాలి.
2. విచార సాగర మంథనము చేసి, నోటి నుండి ఎప్పుడూ ఎటువంటి తప్పుడు మాటలు వెలువడని విధముగా మన అవస్థను తయారుచేసుకోవాలి. అడుగడుగులోనూ తమ లెక్కలను చెక్ చేసుకోవాలి.

## వరదానము:- నిమిత్త మరియు నిర్మాన భావముతో సేవ చేసే శ్రేష్ఠ సఫలతామూర్త భవ

సేవాధారీ అనగా సదా తండ్రి సమానంగా నిమిత్తము అయ్యేవారు మరియు నిర్మానముగా ఉండేవారు. నిర్మానతయే శ్రేష్ఠ సఫలతకు సాధనము. ఏ సేవలోనైనా సఫలతను ప్రాప్తి చేసుకునేందుకు నమ్రతా భావమును మరియు నిమిత్త భావమును ధారణ చెయ్యండి, దీని ద్వారా సేవలో సదా ఆనందాన్ని అనుభవము చేస్తారు. సేవలో ఎప్పుడూ అలసట ఉండదు. ఏ సేవ లభించినా కానీ, ఈ రెండు విశేషతలతో సఫలతను పొందుతూ సఫలతా స్వరూపులుగా అవుతారు.

## స్లోగన్:- క్షణములో విదేహీగా అయ్యే అభ్యాసము ఉన్నట్లయితే సూర్యవంశములోకి వచ్చేస్తారు.

22-03-24 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

## "మధురమైన పిల్లలూ - ఎంత సమయం లభిస్తే అంత సమయం అంతర్ముఖులుగా ఉండేందుకు పురుషార్థం చేయండి, బాహ్యాముఖతలోకి రాకండి, అప్పుడే పాపాలు అంతమవుతాయి"

**ప్రశ్న:-** బాబా పిల్లలందరికీ నేర్పించే ఎక్కే కళలోని పురుషార్థము ఏమిటి?

**జవాబు:-** 1) పిల్లలూ, ఎక్కే కళలోకి వెళ్ళాలంటే బుద్ధియోగాన్ని ఒక్క తండ్రితో జోడించండి. ఫలానావారు ఇలా ఉన్నారు, వీరు ఇలా చేస్తారు, వీరిలో ఈ అవగుణాలు ఉన్నాయి – ఈ విషయాలలోకి వెళ్ళవలసిన అవసరం లేదు. అవగుణాలను చూడడం నుండి ముఖాన్ని తిప్పేసుకోండి. 2) ఎప్పుడూ కూడా చదువుపై అలగకండి. మురళిలో మంచి, మంచి పాయింట్లు ఏవైతే ఉంటాయో వాటిని ధారణ చేస్తూ ఉండండి, అప్పుడే ఎక్కే కళ ఏర్పడగలదు.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. ఎవరిలోనైనా ఏదైనా అవగుణము కనిపిస్తే మీ ముఖాన్ని తిప్పేసుకోవాలి. చదువుపై ఎప్పుడూ అలగకూడదు. దత్తాత్రేయుని వలె అందరి నుండి గుణాలను గ్రహించాలి.
2. బయటి నుండి బుద్ధిని తొలగించి అంతర్ముఖులుగా ఉండే అభ్యాసము చేయాలి. వ్యాపార, వ్యవహారాలలో ఉంటూ దేహీ–అభిమానులుగా ఉండాలి. ఎక్కువగా మాటలలోకి రాకూడదు.

### వరదానము:- ఈశ్వరీయ సేవ యొక్క బంధనము ద్వారా సమీప సంబంధములోకి వచ్చే రాయల్ ఫ్యామిలీకి అధికారీ భవ

ఈశ్వరీయ సేవ యొక్క బంధనము సమీప సంబంధములోకి తీసుకువస్తుంది. ఎవరు ఎంత సేవ చేస్తారో, అంతగా ఆ సేవకు ఫలంగా సమీప సంబంధములోకి వస్తారు. ఇక్కడి సేవాధారులు అక్కడి రాయల్ ఫ్యామిలీకి అధికారులుగా అవుతారు. ఎంతగా ఇక్కడ కష్టమైన సేవను చేస్తారో, అంతగా అక్కడ హాయిగా సింహాసనముపై కూర్చుంటారు మరియు ఇక్కడ ఎవరైతే విశ్రాంతిని తీసుకుంటారో వారు అక్కడ అంతగా పని చేస్తారు. ఒక్కొక్క క్షణము, ఒక్కొక్క పని యొక్క లెక్కాపత్రము తండ్రి వద్ద ఉంది.

### స్లోగన్:- స్వ పరివర్తన ద్వారా విశ్వ పరివర్తనా వైబ్రేషన్‌ను తీవ్రగతితో వ్యాపింపజేయండి.

23-03-24 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

## "మధురమైన పిల్లలూ - ఏ విధంగా బాబా మరియు దాదా ఇరువురూ నిరహంకారులో, నిష్కామ సేవను చేస్తారో, తమ కొరకు ఎటువంటి లోభమూ లేదో, అలా పిల్లలైన మీరు కూడా బాబా సమానముగా అవ్వండి"

**ప్రశ్న:-** పేదల పాలిటి పెన్నిధి అయిన బాబా పేద పిల్లల భాగ్యాన్ని ఏ ఆధారముపై ఉన్నతముగా తయారుచేస్తారు?

**జవాబు:-** బాబా అంటారు – పిల్లలూ, ఇంట్లో ఉంటూ అన్నింటినీ సంభాళిస్తూ సదా బుద్ధి ద్వారా – ఈ సర్వస్వమూ బాబాదే అని భావించండి. ట్రస్టీలుగా అయి ఉన్నట్లయితే భాగ్యము చాలా ఉన్నతముగా అవుతుంది, ఇందులో చాలా సత్యత కావాలి. పూర్తి నిశ్చయము ఉన్నట్లయితే యజ్ఞము నుండి పాలన జరుగుతున్నట్లు ఉంటుంది. ఇంట్లో ట్రస్టీలుగా ఉంటూ శివబాబా భండారము నుండి తింటున్నట్లే. బాబాకు అంతా సత్యాన్నే తెలియజేయవలసి ఉంటుంది.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. సదా ఇదే నషాలో ఉండాలి – శాంతి, సుఖము, సంపదల సాగరుడైన బాబా మనకు లభించారు, మనకు సర్వస్వమూ ఆ ఒక్కరి నుండే లభిస్తుంది. ఇటువంటి తండ్రికి మనం సమ్ముఖములో కూర్చొన్నాము. వారు మనల్ని చదివిస్తున్నారు.
2. తమ అహంకారాన్ని వదిలి బాబా సమానముగా నిష్కామ సేవను చేయాలి. నిరహంకారులుగా ఉండాలి. సందేశకులుగా అయి అందరికి సందేశాన్ని ఇవ్వాలి.

## వరదానము:- సర్వ పదార్థాల ఆసక్తుల నుండి అతీతులయ్యే అనాసక్త, ప్రకృతీజీత్ భవ

ఒకవేళ ఏ పదార్థమైనా కర్మేంద్రియాలను విచలితము చేసినా అనగా ఆసక్తి భావము ఉత్పన్నమైనా, వారు అతీతంగా అవ్వలేరు. కోరికలే ఆసక్తుల యొక్క రూపము. కొందరు – కోరిక లేదు కానీ మంచిగా అనిపిస్తుంది అని అంటారు. కానీ ఇది కూడా సూక్ష్మ ఆసక్తి – ఈ పదార్థాలు అనగా అల్పకాలిక సుఖాన్ని ఇచ్చే ఈ సాధనాలు ఆకర్షితమైతే చెయ్యటం లేదు కదా? అని వీటిని సూక్ష్మరూపంలో చెకింగ్ చేసుకోండి. ఈ పదార్థాలు ప్రకృతి సాధనాలు, ఎప్పుడైతే వీటి నుండి అనాసక్తులుగా అనగా అతీతంగా అవుతారో, అప్పుడే ప్రకృతిజీతులుగా అవుతారు.

## స్లోగన్:- నాది-నాది అన్న జంజాటాలను వదిలి అనంతములో ఉండండి, అప్పుడే విశ్వ కళ్యాణకారులు అని అంటారు.

24-03-24 ప్రాతః మురళి ఓంశాంతి "అవ్యక్తబాప్‌దాదా" రివైజ్ - 13-03-98 మధువనం

## "హోలీ అన్న మాట యొక్క అర్థ స్వరూపములో స్థితులవ్వటము అనగా బాబా సమానంగా అవ్వటము"

- ❖ ఈ రోజు బాప్‌దాదా తమ హోలీయెస్ట్, హైయ్యస్ట్ మరియు రిచెస్ట్ ఇన్ ది వరల్డ్ పిల్లలను నలువైపులా చూస్తున్నారు.
- ❖ హోలీయెస్ట్ అనగా శరీరము కూడా పవిత్రంగా ఉంటుంది మరియు ఆత్మ కూడా పవిత్రంగా ఉంటుంది - ఇటువంటి పవిత్రతను ఆత్మలైన మీరు ప్రాప్తి చేసుకుంటారు. మనస్సు-మాట-కర్మ, ఈ మూడు పవిత్రంగా అవ్వటం ద్వారా ఇటువంటి ప్రారబ్ధము ప్రాప్తిస్తుంది.
- ❖ హైయ్యస్ట్‌గా అవుతారు కనుక పూజింపబడతారు. ఇప్పుడు కూడా స్వరాజ్య అధికారులుగా అవుతారు మరియు భవిష్యత్తులో కూడా రాజులకే రాజుగా అవుతారు.
- ❖ శ్రేష్ఠ ఆత్మలైన మీరు బాబా ద్వారా ఎటువంటి భాగ్యాన్ని తయారు చేసుకుంటున్నారంటే - మా అడుగులో పదమాలు ఉన్నాయి అని మీరు అనుభవం చేసుకుంటారు మరియు వర్ణన కూడా చేస్తారు. మీరు అటువంటి రిచెస్ట్ ఇన్ ది వరల్డ్.
- ❖ ముందు భస్మము చెయ్యండి, అశుద్ధాన్ని, బలహీనతలను, చెడును కాల్చండి, ఆ తరువాత జరుపుకోండి. పరమాత్మ రంగులో రంగరించబడటము అనగా బాబా సమానంగా అవ్వటము. కర్మలు చెయ్యండి కానీ అవ్యక్త ఫరిశ్తాలుగా అయ్యి పని చెయ్యండి. ఇప్పుడు ఎటువంటి వ్యర్థ సంకల్పాలు లేక వ్యర్థ కర్మలు, వ్యర్థ మాటలు, వ్యర్థ సంబంధ సంపర్కాలు కూడా ఉండకూడదు ఎందుకంటే వ్యర్థ సంబంధ సంపర్కాలు కూడా చాలా మోసగిస్తాయి.

**వరదానము:- హోలీ అనే పదము యొక్క అర్థాన్ని జీవితములోకి తీసుకువచ్చి పురుషార్థపు వేగాన్ని తీవ్రతరం చేసే తీవ్ర పురుషార్థీ భవ**

హో లీ అనగా ఏ విషయమైతే జరిగిపోయిందో, గడిచిపోయిందో దానిని పూర్తిగా సమాప్తము చెయ్యటము. గతం గతః చేసి ముందుకు వెళ్ళటము, ఇదే హోలీని జరుపుకోవటము. గతించిపోయిన విషయము - అది ఏదో చాలా పాత జన్మలోని విషయములా అనిపించాలి. ఎప్పుడైతే ఇటువంటి స్థితి ఏర్పడుతుందో అప్పుడు పురుషార్థపు వేగము తీవ్రతరం అవుతుంది. కావున స్వయం లేక ఇతరుల యొక్క గతించిపోయిన విషయాలను చింతనలోకి తీసుకురాకండి, మనస్సులో పెట్టుకోకండి మరియు వాటిని వర్ణన అయితే అసలు ఎప్పుడూ చేయకూడదు, అప్పుడే తీవ్ర పురుషార్థులుగా అవ్వగలరు.

**స్లోగన్:- నాది అన్న అనేక సంబంధాలను సమాప్తము చెయ్యటమే ఫరిశ్తాగా అవ్వటము.**